PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 114 | 07 శుక్రవారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

## జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం

# 2 నిముషాల పని..!





- రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తున్న వైకాపా
- డిఎస్సీపై కావాలనే నానా యాగీ చేస్తున్నారు
- పొగాకు రైతుల వద్దకు వెళ్లి హంగామా చేశారు
- రైతన్నల పొలాలను ధ్వంసం చేసి..వారిని క్షోభ పెట్టారు

**అమరావతి,ఆగస్ట్6(ప్రజా సీమ)**

జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. కానీ రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరూ గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించామని అన్నారు. వైసీపీ నేతలు కోర్టులతో కూడా చీవాట్లు పడ్డారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. ...మిగతా 2 లో...

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కండి

- బ్రేకకఫాస్ట్ మీట్‌లో మంత్రులకు లోకేశ్ పిలుపు

**అమరావతి,ఆగస్ట్6(ప్రజా సీమ)**



స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంత్రులకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కూటమి జయకేతనం ఎగరేసేలా మంత్రులంతా కష్టపడాల్సి ఉంటుందన్నారు. గురువారం కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులతో లోకేశ్ బ్రేక్ ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకోవాలన్నారు. ఈ ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసం, కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిన తీరును అందరికీ తెలియాలని చెప్పారు. ప్రతి ఇంటి వద్దా కనీసం 3 నిమిషాలైనా ఉండి వివరించాలంటూ మంత్రులకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాలపై లోకేశ్ వద్ద మంత్రులు చర్చించారు. ఎల్‌నినో పరిస్థితులను ప్రజలకు అసెంబ్లీ వేదికగా వివరిద్దామని మంత్రి తెలిపారు. జలాశయాల్లోకి వరద రావడం కాస్త ఊరటనిచ్చే అంశమని చెప్పుకొచ్చారు. తొలి ప్రాధాన్యం తాగునీరు, ద్వితీయ ప్రాధాన్యం పశుగ్రాసానికి ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారానికి అసెంబ్లీని వేదిక చేసుకుందామని మంత్రులకు లోకేశ్ వివరించారు.

## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు..

- యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదం
- రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు

**అమరావతి,ఆగస్ట్6(ప్రజా సీమ)**

పలు కీలక నిర్ణయాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026, ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించి.. ...మిగతా 2 లో...

## జగన్ అరాచకాలతో జనం బెంబేలు

- పరామర్శల పేరుతో శాంతిభద్రతల సమస్య
- గంజాయి, తాగుబోతు బ్యాచ్‌లతో వీరంగం
- రెండున్నరేళ్లలో అనేక రకాలుగా అకృత్యాలు
- ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయినా పాశ్చాత్తాపం ఏదీ
- మీడియా సమావేశంలో మండి పడ్డ హోంమంత్రి అనిత

**అమరావతి,ఆగస్ట్6(ప్రజా సీమ)**


వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పారమర్శల పేరుతో రాష్ట్రంలో అరచాకం సృష్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత నుంచి పరామర్శల పేరుతో జగన్ సృష్టించిన విధ్వంసాన్ని వివరిస్తూ మీడియాకు ఆమె ప్రజెంటేషన్ ఇచాాంఐదలను గొడ్డలి పార్టీ అధ్యక్షుడు ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్లలో జగన్ చేసిన పర్యటనలతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. పరామర్శల పేరుతో విధ్వంసం, అరాచకం సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. ...మిగతా 2 లో...

### క్యా బోలీ్త పబ్లిక్ పేరిట...

## దేశ వ్యాప్త పర్యటనలు

- విద్య వ్యాపార వస్తువుగా మారింది
- ఎల్‌కెజికే లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు
- నిరుద్యోగం, ఫీజుల దోపిడీ,ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యంపై పోరు
- ప్రెజర్ గ్రూపుగా పనిచేసేందుకే నిర్ణయం
- కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే

**ముంబై,ఆగస్ట్6(ప్రజా సీమ) :**



కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే దేశవ్యాప్తంగా 'క్యా బోలీ్త పబ్లిక్' అంటే ప్రజలు ఏమంటున్నారు... పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభి స్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. విద్యార్థి నిరసనలతో దేశం దృష్టి ఆకర్షించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక ప్రకటన చేసింది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'క్యా బోలీ్త పబ్లిక్' పేరిట జాతీయస్థాయి ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించింది. ప్రజల ఆం దోళనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం చేసింది.

...మిగతా 2 లో...

## విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

- కొత్త బిల్లుతో దేశంలో సేవాకార్యక్రమాలకు గండి
- కేంద్రం తీరుపై మండిపడ్డ ఎంపి శశిథరూర్



**న్యూఢిల్లీ,ఆగస్ట్6(ప్రజా సీమ) :**

దేశంలో విదేశీ నిధుల అక్రమ వినియో గాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెం చేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధుల నియంత్రాణ చట్టం సవరణ-2026 బిల్లును తీసుకువచ్చింది. దీనిద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న విదేశీ విరాళాల నియంత్రణ చట్టం మరింత కఠినతరం కానుంది. ...మిగతా 2 లో...

## మెటా తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

- తన ఖాతాను నియంత్రిండంపై ఆక్షపణ
- ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్6(ప్రజా సీమ)**



ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆవ్యక్తం చేశారు. భారత్ లో తన ఖాతాను ఎందుకు నియం త్రిం చారని ఆయన ప్రశ్నించారు. తన అకౌంట్ నియంత్రణపై మెటా అధికా రులను ప్రశ్నిస్తే సరిగా సమాధానం ఇవ్వడం లేదని, ఈమెయిల్ పంపినా కూడా స్పందించడం లేదన్నారు. ...మిగతా 2 లో...

## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

- రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,ఆగస్ట్6(ప్రజా సీమ)**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి చేయనుంది. ...మిగతా 2 లో...

# జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం 2 నిముషాల పని..!

మొదటిపేజీ తరువాయి

స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కోర్టుల చీవాట్లు పెట్టినా వైసీపీ నేతలు యాగీ చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై వైసీపీ నేతలు ఇప్పుడు ధర్నాలు చేయడం ఏంటని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ నేతలకు అసలు రిజర్వేషన్ల గురించి తెలియదని విమర్శించారు. డీఎస్సీలో హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై.. అందరికీ తెలపాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆదేశించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిన్న దేవరపల్లిలో పర్యటన సందర్భంగా రైతన్నల పొలాలను గొడ్డలి పార్టీ శ్రేణులు నాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్టగొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్ర పటాలు పగలకొట్టడం ఆక్షేపణీయమని అన్నారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని ఆగ్రహించారు. అనేకమంది రైతులు తనకు మెసేజ్‌లు పంపారని తెలిపారు. తమ పంట దెబ్బతిందని అన్నదాతలు తనకు వివరించారని అన్నారు. చివరకు జగన్ పరామర్శలు అంటే జనం భయపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ఈ నెలాఖరుకు వెలుగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలకు తాగునీటి కోసం నీళ్లు ఇస్తామని వెల్లడించారు. ఎల్‌నినో గురించి మంత్రులు ప్రజలకు తెలపాలని సూచించారు. ఇంత వర్షాభావం ఉన్న కూడా మంచినీటికి కూడా మనం నీళ్లు ఇస్తున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా తొలిసారి థింసా గిరిజన నృత్యానికి గిన్నిస్ రికార్డు వచ్చిందని ప్రస్తావించారు. ఈ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర ప్రజల్లో ఓ సెంటిమెంట్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అక్కడ ల్యాండింగ్ కూడా సముద్రం మీద నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేశామని వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత భారత్ ఈ రెండు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంత్రుల ప్రసంగాల్లో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. క్వాంటం వ్యాలీ జనవరిలో ప్రారంభమవు తుందని ప్రకటించారు. 'దిశా' అనేది అసలు చట్టం రూపం నోచుకోలేదని సీఎం తెలిపారు. అయినా 'దిశా' పోలీస్ స్టేషన్లు, వాహనాలని చెప్పి హడావుడి చేశారని దుయ్యబట్టారు. 'దిశా' చట్టం అని పంపితే కేంద్రప్రభుత్వం తిరస్కరించి వెనక్కు పంపిందని ప్రస్తావించారు. రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవుతున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లుగా మందు తాగించి ప్రజలను తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. గంజాయి బ్యాచ్‌ను జెన్ జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్దిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను మంత్రులే తీసుకోవాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే తేడా లేకుండా రూ.1100కోట్లు విద్యుత్ రాయితీలు ఇచ్చామని ప్రస్తావించారు. ఆక్వా ఫీడ్ ఎక్స్‌పోర్ట్ 50శాతం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని తెలిపారు. అగ్రిగోల్డ్ అంశంపై కేబినెట్‌లో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో కేబినెట్ సబ్ కమిటీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు 11 రాష్ట్రాల్లో ఉన్నారని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. భూములు వేలం వేయడంలో సరైన ధర రావాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేలంతో పాటు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా చూడాలని కేబినెట్ సబ్ కమిటీకు సూచించారు. ఇప్పటికే 15 ఏళ్లు పూర్తి అయిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కేబినెట్ సబ్ కమిటీ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ నెల 13వ తేదీన సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో సీఎం కాన్వాయ్ ప్రయాణించి నేరుగా ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు వస్తుందని వెల్లడించారు. అక్కడ వాటి తాళాలను ముఖ్యమంత్రికి అందజేస్తారని చెప్పారు. విజయదశమి నాటికి మంత్రుల క్వార్టర్స్‌ను సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు...

మొదటిపేజీ తరువాయి

మరింత పటిష్ఠ చట్టాల రూపకల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేబినేట్ అనంతరం వివరాలను మంత్రి పార్ధసారథి మీడియాకు వివరించారు. మున్సిపల్ భూముల లీజు గడువు పెంపునకు చట్టసవరణల ప్రతిపాదన, యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. పాదచారుల భద్రత పాలసీ-2026, రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు, అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపునకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్విన్ టవర్స్ నిర్మాణ బాధ్యతలను ఎల్‌అండ్‌టీకి అప్పగించేందుకు అంగీకారం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు డిజైన్ల కోసం అదనపు నిధులు, అమరావతి భూ కేటాయింపులపై జీవోఎం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ-టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏదుల ముస్తూరులో 19.55 ఎకరాలు ఎపిఐఐసికి బదిలీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మసముద్రంలో 13.45 ఎకరాలు సియుడిఎకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా యుడిఎ పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని, వాటి సంఖ్య 21 నుంచి 23కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కండలేరు నుంచి పరిశ్రమల క్లస్టర్‌కు నీటి సరఫరాకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందన్నారు. విజయవాడ ఆటోనగర్ కాలనీవాసులకు జఆ÷ూ హక్కులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. 400 హౌసింగ్ యూనిట్ల భూ సమస్యకు కేబినెట్‌లో పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ భూ వివాదాల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అమరావతి 'ఐ' ప్రాజెక్టుకు సవరించిన టెండర్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎత్తైన అమరావతి ఐ నిర్మాణానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు 'ఆమ్నిబస్ చట్టం-2026' చట్టాన్ని తీసుకొచ్చామని, పెట్టుబడులకు అడ్డంకుల తొలగింపే ఆమ్నిబస్ చట్టం లక్ష్యమని పార్ధసారథి స్పష్టం చేశారు. కుప్పం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు ప్రత్యేక పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. డి-ఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం రీ-డిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏపీ పిపిపి పాలసీ-2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు. ఖఖఖ ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. భారీ పెట్టుబడుల ఆకర్షణెళి కొత్త పిపిపి పాలసీ లక్ష్యమని తెలిపారు. మోతడకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సమీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని మంత్రి పార్ధసారథి పేర్కొన్నారు.

# జగన్ అరాచకాలతో జనం బెంబేలు

మొదటిపేజీ తరువాయి

జగన్ బూటకపు పరామర్శలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. మంచి, చెడు రెండింటిని ప్రజలు గమనిస్తారని తెలిపారు. ఈ రెండేళ్లలో రెండు వేర్వేరు నడవడిక ఉన్న నాయకులను ప్రజలు చూశారని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు రోజుకు 18 గంటలు కష్టపడుతు న్నారని, సీఎం కృషితోనే పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని వివరించారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తోందని వెల్లడించారు. మరోవైపు గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకం జరుగుతోందని ఆగ్రహించారు. ఆయన బయట అడుగుపెడితే మహిళలకు రక్షణ లేదని, సామాన్య ప్రజలు వ్యాపారాలు చేసుకోలేరని చెప్పుకొచ్చారు. పోలీసులను సైతం బెదిరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఏపీలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏదో ఒక పరామర్శ పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్తు మన బిడ్డలదని... మన చుట్టూ ఎలాంటి నాయకులు ఉన్నారో గమనించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ధర్నాలు, నిరసనలు చేసే హక్కు ప్రతిపక్షానికి ఉందని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలు బాధ్యతాయుతమైన ప్రశ్నలు అడగాలని.. తాము సమాధానం చెబుతామని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పనినైనా ఆయన చేస్తున్నారా ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. దిశాబిల్లు ఉపసంహరణపై హోం మంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో దిశా చట్టం లేకుండానే పోలీస్ స్టేషన్లు పెట్టారని, పోలీసులకు బాధ్యతలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. పోలీసులకు ఫింగర్ ప్రింట్ అథంటికేషన్ ఎక్యూప్‌మెంట్ కూడా వైసీపీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఎంతమంది వస్తారు, బారికేడ్లు ఎంత ఎత్తులో ఉండాలో పోలీసులే చెబుతారని అన్నారు. చట్టాలను గౌరవించేవారికి అవి వర్తిస్తాయని చెప్పారు. వారు నిబంధనలను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. విధ్వంసం సృష్టించాలనే ఆయన బయటకు వస్తున్నారని మండిపడ్డారు. 2019కు ముందు ఒక్క ఛాన్స్ అని చెప్పి అరాచకం సృష్టించారని ఆగ్రహించా రు. శుక్రవారం వస్తే చాలు ఎవరిని జైల్లో పెడతారో తెలియని పరిస్థితి వైసీపీ హయాంలో ఉందని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పనుల గురించి చెప్పుకోవడానికి ఎన్ని పేజీలైనా సరిపోవని తెలిపారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని జగన్ చూడలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎక్కడికి వచ్చినా విధ్వంసాలు, ఉద్రేకాలు సృష్టిస్తున్నారని ÷ర్ అయ్యారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించే తాము చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జగన్ వెనుక ఉన్నది జన్‌జీలు కాదని.. గంజాయిలు అని ఎద్దేవా చేశారు. జగన్‌కు అర్హత మేరకే సెక్యూరిటీ కల్పించామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. డీఎస్సీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కోర్టులు చెప్పాయని ప్రస్తావించారు. వైసీపీ నేతలకు మంత్రి నారా లోకేశ్ అంటే భయమని విమర్శించారు. భస్మాసురుడికి అహం తలకెక్కినట్లే జగన్ ప్రవర్తన ఉందని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చిన ప్రజల నాశనాన్ని కోరుకున్నారని ఆగ్రహించారు. భస్మాసురుడికి పట్టిన గతే గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి పడుతుందని హోం మంత్రి అనిత సెటైర్లు గుప్పించారు. విజనరీ నాయకుడు చంద్రబాబు ఏపీని అభివృద్ధి చేస్తున్నారని ఉద్ఘాటించారు. ఆయన విధ్వంసం, అరాచకాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. మిర్చి రైతుల పరామర్శ పేరుతో గుంటూరు మిర్చియార్డుకు వెళ్లి రైతులను తన బౌన్సర్లతో కొట్టించారని ఆగ్రహించారు. మిర్చి టిక్కీలను ఫ్యాన్ పార్టీ నేతలు దొంగతనం చేశారని ఆరోపించారు. పరామర్శ పేరుతో బల ప్రదర్శనలు చేసి.. రైతులను కొట్టి.. దొంగతనాలు చేస్తారా..? ఇదేం తీరు.? అని ప్రశ్నించారు. గంజాయి తాగండి... మహిళలను ఏడ్పించాలని జగన్ మోహన్ రెడ్డి జనాలకు చెప్పాలనుకుంటున్నారా..? అని ఎద్దేవా చేశారు. జగన్ సొంత బాబాయ్ హత్యలో ఆయన వ్యవహరించిన తీరు చూశారని తెలిపారు. తల్లిదండ్రులు యువతను గొడ్డలి పార్టీ కార్యక్రమాలకు పంపొద్దని హోం మంత్రి అనిత సూచించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివి

## -ఆయన విగ్రహానికి నివాళులర్పించిన మంథని స్వర్ణకార సంఘం నాయకులు

(ప్రజా సీమ)

తెలంగాణ సిద్ధాంతకర్త, స్వర్ణకారుల ముద్దుబిడ్డ, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ సేవలు మరువలేనివని స్వర్ణకార సంఘం జిల్లా నాయకులు అన్నారు. శుక్రవారం జయశంకర్ జయంతి సందర్భంగా మంథని పట్టణ కేంద్రంలోని బొక్కల వాగు పై ఉన్న ఆయన విగ్రహానికి స్వర్ణకార సంఘం పెద్దపల్లి జిల్లా, మంథని పట్టణ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లాఉపాధ్యక్షులు గుండోజు ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి సిరికొండ నాగన్న, జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ నాగేష్ లు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధనలో జయశంకర్ సార్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. తెలంగాణకు నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నాటి నుంచి లెక్కలతో సహా వివరించి ప్రజలు, మేధావులు, విద్యావంతులను చైతన్యం చేసిన నిరంతర తపస్వి అని కొనియాడారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మంథని సభ్యులు మూగల ప్రకాష్, బొల్లంపల్లి లచ్చన్న, కట్ట శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, సిరికొండ శివమణి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మెటా తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీ ఒత్తిళ్లకు తలగొద్దని మోటా సంస్థకు కేజ్రీవాల్ సూచించారు. తన సోషల్ మీడియా ఖాతాను భారత్‌లో ఎందుకు నిలిపివేశారో సంస్థ నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని కేజ్రీవాల్ మండిపడ్డారు. మెటా ఇండియా కార్యాలయంలో మౌఖికంగా విచారించినా ఎలాంటి సరైన సమాధానం రాలేదని, తాము పంపిన ఈమెయిల్స్‌కు సాధారణ రసీదులు మాత్రమే వస్తున్నాయని ఆరోపించారు. ఇది చాలా చెత్త సేవ అంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ఒత్తిళ్లకు తలవంచకండి.. లేదంటే భవిష్యత్తులో దేశంలో ప్రధాని ఖాతా ఒక్కటే నడుపుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తారు' అంటూ ఆయన ఎద్దేవా చేశారు. మెటా సంస్థ తన సేవలను మరింత బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కేజ్రీవాల్ అన్నారు. కాగా, దేశంలో మెటా సంస్థపై ప్రస్తుతం తీవ్రస్థాయిలో ప్రభుత్వ నిఘా, విచారణ కొనసాగుతున్న తరుణంలో కేజ్రీవాల్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

మొదటిపేజీ తరువాయి

ఈ బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు-2026పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న ఈ కొత్త బిల్లు దేశంలోని పౌర సమాజంపై ప్రభుత్వ నియంత్రణను మరింత పెంచేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు.. స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల సంఘాలను సమాజంలో అభివృద్ధి భాగస్వాములుగా కాకుండా, విదేశీ ప్రమేయాలుగా చూపేలా ఉన్నాయని శశిథరూర్ ఆరోపించారు. 'ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా, గడువు ముగిసినా లేదా సరెండర్ చేసినా.. ఆ సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల నిర్వహణను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకునేందుకు ఈ కొత్త బిల్లు వీలు కల్పిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక 'అధికార యంత్రాంగం' ఏర్పాటుకు కేంద్రం పావులు కదుపుతోంది. ఈ నిబంధన ద్వారా పాలనా పరమైన నిర్ణయాలతోనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడిచే ఆస్పత్రులు, విద్యాసంస్థలు, భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉంది' అని థరూర్ ఆరోపించారు. కేరళలో పలు ఛారిటబుల్ ట్రస్ట్‌లు, పాఠశాలలు, ఆస్పత్రులు గత శతాబ్ద కాలంగా కులమతాలకు అతీతంగా పేదలకు వైద్య, విద్యా సేవలు అందిస్తున్నాయని థరూర్ గుర్తుచేశారు. ఈ సంస్థలు స్థానిక విరాళాలతో పాటు విదేశీ నిధుల ద్వారా ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చుకుంటూ పేదలకు అండగా నిలుస్తున్నాయని చెప్పారు. ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనల పేరుతో ఈ సంస్థలను వేధించడం, ఆస్తులను జప్తు చేయడం వల్ల చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కఠినమైన నిబంధనల వల్ల విదేశీ నిధులు 87 శాతం మేర తగ్గిపోయి వేలాది సేవా సంస్థలు మూతపడ్డాయని, ఇప్పుడు తెస్తున్న ఈ కొత్త బిల్లు వాటిని శాశ్వతంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని థరూర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కక్షసాధింపు చర్యల వల్ల కోట్లాది మంది పేదలకు అందుతున్న వైద్య, విద్య సేవలు నిలిచిపోతాయని హెచ్చరించారు.


# బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి

దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

# క్యా బోల్తీ పబ్లిక్ పేరిట...
# దేశ వ్యాప్త పర్యటనలు

మొదటిపేజీ తరువాయి



సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతి ఒక్కరితోనూ మమేకమవుతామని తెలిపారు. సీజేపీ ఒక రాజకీయ పార్టీగా మారకుండా ఒక ఒత్తిడి బృందంగానే కొనసాగుతుందని దీప్కే ప్రకటించారు. మహారాష్ట్రలో నిర్వహించిన పార్టీ ప్రధాన బృంద సమావేశం అనంతరం దీప్కే ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశం లేదని, ప్రజల తరఫున ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రెషర్ గ్రూప్‌గా పనిచేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో తగ్గుతున్న విశ్వాసం వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మన దేశంలో సంస్థాగత జవాబుదారీతనం ప్రమాదకర స్థితిలో ఉంది. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదకర సంకేతం. గతంలో ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకునేవారు. ఈ రోజు ఎవరు ఓటు వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ప్రజాస్వామ్యం ఇలా పనిచేయదు. మనం ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సరిదిద్దాలి. మనం ఇది చేసేంత వరకు దేశంలో ఎన్నికల అవకతవకలు కొనసాగుతాయి' అని దీప్కే పేర్కొన్నారు. నిరుద్యోగం దేశంలో ఒక ప్రధాన సమస్య అని, దీనిని దేశవ్యాప్త సమస్యగా పరిగణిస్తామని దీప్కే తెలిపారు. భారతీయ కుటుంబాలకు నాణ్యమైన విద్య రోజురోజుకూ భారంగా మారుతోందని, అందుకే ఆ అంశంపైనే తొలుత తాము దృష్టిసారిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. సెప్టెంబర్ నుంచి ప్రజల్లోకి వెళ్తామని మీడియా వేదికగా తెలియజేశారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చెప్పిన ప్రకారం.. విద్య ప్రాథమిక హక్కు. గత కొన్నేళ్లుగా అది ఒక వ్యాపారంగా మారిపో యిందని దీప్కే ఆందోళన వ్యక్తంచేశారు. తమ ప్రచారంలో పాల్గొనాలనుకునేవారు అధికారిక క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలని సూచించారు. ఆ క్యూఆర్ కోడ్‌లను మీడియా సమావేశంలో ప్రదర్శించారు. సభ్యత్వం పూర్తిగా ఉచితమని చెప్పారు. మోసపూరిత చెల్లింపు అభ్యర్థనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా... ఒత్తిడి తెచ్చే సంస్థగా సీజేపీ పనిచేస్తుందని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రజలు ఉదయం ఒక పార్టీకి ఓటేస్తే సాయంత్రంకల్లా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు.

ప్రజాసీమ

# మంత్రి లోకేష్ రాజీనామా చెయ్యాలి

(ప్రజా సీమ)

వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, పి.ఎ.సి. సభ్యులు, పార్లమెంట్ ఇన్‌చార్జ్ పినిపే విశ్వరూప్ మరియు అమలాపురం అసెంబ్లీ ఇన్‌చార్జ్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ అధ్యక్షతన డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చెయ్యాలని,ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని గురువారం రిలే నిరాహార దీక్ష ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా డాక్టర్ పినిపే శ్రీకాంత్ మాట్లాడుతూ... విద్యార్థులు, యువతను నమ్మించి మోసం చేస్తూ వారి భవిష్యత్తుతో రాజకీయం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో 'నీట్' పేపర్ లీకేజ్ వివాదంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇక్కడ కూడా కూటమి ప్రభుత్వం చేసిన మోసంపై సీబీఐ విచారణ జరిపించి, బాధ్యుడైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు ఈ పోరాటాన్ని ఇంతటితో ఆపకుండా మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి,ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయేల్, రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు,వంటెద్దు వెంకన్నాయుడు, త్రినాథ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సంసాని నాని, అల్లవరం మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, ఉప్పలగుప్తం మండల అధ్యక్షులు బద్రి బాబ్జి, ఎంపీపీ ఇళ్ల శేషారావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు జిన్నూరి బాబీ, మాజీ ఎంపీ



చింతా అనురాధ, కుడుపూడి భరత్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనాగేంద్ర మణి, రాష్ట్ర బూత్ వింగ్ కార్యదర్శి ఉండ్రు వెంకటేష్, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి నూలు రమేష్, విద్యార్థి విభాగ జాయింట్ సెక్రటరీ మద్ధింశెట్టి ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సరేళ్ళ రామకృష్ణ, జోన్ 2 విద్యార్థి విభాగ రీజనల్ కో ఆర్డినేటర్ జిల్లెల రమేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్, జిల్లా అధికార ప్రతినిధి సుధ గణపతి, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు జిన్నూరి వెంకటేశ్వరరావు, మరియు నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యెంట్రుకోనలో అగ్నిప్రమాదం

## ఇల్లు పూర్తిగా దగ్ధం, రూ.2 లక్షల నష్టం, మహిళ సురక్షితం

(ప్రజా సీమ)

అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం యెంట్రుకోన గ్రామంలోని తిక్కిరెడ్డి వారి వీధిలో గురువారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం సంభవించి, ఒక ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ప్రమాద సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, గృహోపకరణాలు మరియు విలువైన పత్రాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయని, ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు. మంటలు వ్యాపిస్తున్న సమయంలో ఇంట్లోనే చిక్కుకుపోయిన లక్ష్మి అనే మహిళను పక్కింటి వారు గమనించి, ప్రాణాలకు తెగించి అత్యంత సాహసోపేతంగా ఆమెను బయటకు లాగడంతో కేవలం స్వల్ప గాయాలతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మరియు స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయగా, ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై విచారణ జరుపుతున్నారు. సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన ఈ పేద కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థల దాతలు కూడా ముందుకు వచ్చి ఆర్థికంగా, నిత్యావసర వస్తువుల రూపంలో సహాయం అందించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం:

## అధికారి అనంతరామారావు. భూపతి నరేష్

(ప్రజా సీమ)

గురువారం 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. నర్సాపురం అధికారి వారి వీధిలో మరియు పార్క్ సెంటర్లో వార్డ్ లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అధికారి అనంతరామారావు మాట్లాడుతూ ఇంటికీ తిరుగుతూ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటించారు. గ్రామస్థుల సమస్యలు, అవసరాలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అందించిన సంక్షేమ ఫలాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాల ద్వారా విస్తృత పర్యటించారు . ?ఈ సందర్భంగా పశ్చిమగోదావరి తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్ మాట్లాడుతూ, నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారి అభిప్రాయాలు తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమం అందేలా నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. సూపర్-6 హామీలు, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం పథకాలతో పాటు రాజధాని అమరావతి నిర్మాణం, ఉత్తరాంధ్రలో భోగాపురం విమానాశ్రమం పోలవరం ప్రాజెక్టుల పురోగతిని వార్డ్ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి నిడదవోలు అబ్బర్వర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ (రవి) మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



పొన్నాల నాగబాబు వేపూరి వాసు అధికారి కిరణ్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

## మత్తు రహిత సమాజంతోనే వికసిత్ భారత్ నిర్మాణం సాధ్యం

## నషా ముక్త్ యువ వికసిత్ భారత్' కార్యక్రమంలో...ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల

(ప్రజా సీమ) :

ముమ్మిడివరంలో ఓం శాంతి చారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్త్ యువ -- వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, డ్రగ్స్, మద్యం, పొగాకు వంటి మత్తు పదార్థాలు యువత జీవితాలను, కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి యువకుడు మత్తుకు దూరం -- లక్ష్యానికి చేరువ అనే సందేశాన్ని ఆచరణలో పెట్టాలని, కేవలం తాను మారడమే కాకుండా తన కుటుంబ సభ్యులు, స్నేహితులలో కూడా వ్యసనాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. యువత మత్తుకు బానిసైతే దేశ ప్రగతి కుంటుపడుతుందని, కాబట్టి విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, నైతిక విలువలతో ప్రగతి పథంలో ముందుకు సాగాలని సూచించారు. వ్యసన రహిత యువతే 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి బలమైన పునాది అవుతుందని స్పష్టం చేస్తూ, ఈ సామాజిక మార్పులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడి నరసింహారావు, చెల్లి అశోక్, ముమ్మిడివరం సీఐ మోహన్ కుమార్, ముమ్మిడివరం సీడీపీఓ, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సామాజిక కార్యకర్తలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి.. ప్రభుత్వ విప్ దాట్ల

## గత వైసిపి పాలనలో విద్వేషం విధ్వంసమే

(ప్రజా సీమ)

మురమళ్ళ శాసనసభ్యుల కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్ ముమ్మడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మాట్లాడారు.

నిన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల ముందుకు తీసుకువచ్చిన రెండేళ్ల ప్రభుత్వ పాలనా ప్రోగ్రెస్ రిపోర్ట్ పై ఆయన వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూగత వైసీపీ పాలనలో విద్వేషం విధ్వంసమే లక్ష్యంగా సాగితే నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని స్థిరమైన అభివృద్ధి పథంలో నడిపిస్తోంది ఈ ప్రోగ్రెస్ రిపోర్ట్ లో చెప్పిన ప్రతి అంకె వాస్తవం ప్రతి విషయం ప్రభుత్వ విజయానికి ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.కీలక ఆర్థిక అంశాలు గణాంకాలు?సంక్షేమం, అభివృద్ధి వ్యయం?సంక్షేమానికి చేసిన వ్యయం1.49 లక్షల కోట్లు.అభివృద్ధి కార్యక్రమాలకు చేసిన వ్యయం1.34 లక్షల కోట్లు రాష్ట్రంలోకి ఆకర్షించిన పెట్టుబడులు 23 లక్షల కోట్లకు పైగా నిర్మించిన నూతన రహదారులు 3,800 కి.మీ. ఆర్థిక క్రమశిక్షణ బకాయిల చెల్లింపు?రుణాల రీషెడ్యూల్ 1.50 లక్షల కోట్ల రుణాలను రీషెడ్యూల్ చేసి వడ్డీ భారాన్ని తగ్గించడం ద్వారా8,269 కోట్లు ఆదా చేశాం ?ఉద్యోగుల బకాయిలుఉద్యోగులకు సంబంధించిన 30,849 కోట్ల బకాయిలను విడుదల చేశాం?గత ప్రభుత్వ పెండింగ్ బిల్లులుగత వైసీపీ ప్రభుత్వం వదిలేసి వెళ్లిన 19,357 కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించాంకేంద్ర నిధుల సాధన?వైసీపీ హయాంలో నిలిపివేసిన 86 కేంద్ర పథకాలనుపు నరుద్ధరించాంపెండింగ్‌లో ఉన్న 8,695 కోట్లు జమ చేయించి, రాష్ట్రానికి మొత్తంగా 45,138 కోట్ల నిధులను సాధించాం?జి ఎస్ డి పి వృద్ధి 2014-19 మధ్యలో జి ఎస్ డి పి 13.5% ఉంటే, 2019-24 నాటికి 10.30%కి పడిపోయింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం జి ఎస్ డి పి వేగవంతంగా పెంచేలా ప్రణాళికాబద్ధంగా



చర్యలు తీసుకుంటోంది. సామాజిక వర్గాల వారీగా సంక్షేమ ఫలాలు?ఎన్టీఆర్ భరోసా,తల్లికి వందనం అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2.0, ఎన్టీఆర్ వైద్యసేవ వంటి పథకాల ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికీ మేలు చేకూరుస్తున్నాంఎస్సీ సంక్షేమశీ 19,100 కోట్లు (43 లక్షల మంది లబ్ధిదారులు) ఎస్టీ సంక్షేమం 5,730 కోట్లు (9 లక్షల మంది లబ్ధిదారులు) బీసీ సంక్షేమం32,534 కోట్లు (1.18 కోట్ల మంది లబ్ధిదారులు) ?మైనారిటీ వెల్ఫేర్4,856 కోట్లు (17 లక్షలకు పైగా లబ్ధిదారులు) మహిళా సాధికారత ప్రాజెక్టుల పునర్నిర్మాణం మహిళాపారిశ్రామికవేత్తలు: 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడమే లక్ష్యంగా, మహిళలకు రుణ మద్దతు కింద 2,246 కోట్లు అందించాం బ్యాంక్ క్రెడిట్ లింకేజీ ద్వారా 5,43,219 మందికి ఆసరా లభించింది. ?మూలధన వ్యయం గతంతో పోలిస్తే 1.5 రెట్లు అధికంగా వ్యయం చేయడం జరుగుతోంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, సుబ్బరాజు, సూరిబాబు రాజు, అర్ధాని శ్రీనివాసరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ బ్రహ్మ రమేష్ ను పరామర్శించిన.. ఎమ్మెల్యే దాట్ల

(ప్రజా సీమ)

ఇటీవల అనారోగ్య బారినపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న మురమళ్ళ గ్రామ పురోహితులు, శ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణ బ్రహ్మ బ్రహ్మశ్రీ నాగాభట్ల రమేష్ ను గురువారం ప్రభుత్వవిప్,ముమ్మిడివరం శాసనసభ్యులుదాట్ల సుబ్బరాజుపరామర్శించారు.ఆరోగ్య విషయాలు అడిగితెలుసుకున్నారు. వీరి వెంట ఏలూరి మూర్తి తదితరులు ఉన్నారు.



# కేంద్ర ప్రభుత్వ విధానాలపై సమరం

## క్విట్ ఇండియా స్ఫూర్తితో అమలాపురంలో నిరసనలు

## ఆగస్టు 10న కలెక్టరేట్ ముట్టడి: వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

(ప్రజా సీమ)

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10వ తేదీన అమలాపురం జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ఇసుకపట్ల మంగాదేవి పిలుపునిచ్చారు. ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ఆమె విస్తృతంగా పర్యటించి, కరపత్రాలను పంపిణీ చేస్తూ నిరసన కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 1942 ఆగస్టు 9న బ్రిటీష్ పాలకులను దేశం విడిచి పొమ్మని గర్జించిన చారిత్రాత్మక రోజును పురస్కరించుకుని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 9 ఆదివారం కావడంతో, జిల్లా కమిటీలైన సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, మరియు రైతు సంఘాల ఉమ్మడి నిర్ణయం మేరకు సోమవారం (ఆగస్టు 10) ఈ నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనలు, బడ్జెట్ కోతలు గ్రామీణ శ్రామికుల నోటి కాడ కూడు తీసేసేలా



ఉన్నాయని, ఈ పథకాన్ని రాష్ట్రాలకు గుదిబండగా మార్చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తక్షణమే పాత చట్టాన్ని పునరుద్ధరించి, గ్రామీణ ఉపాధి కూలీలకు రోజువారీ కనీస వేతనం రూ. 600లకు పెంచాలని, అలాగే ఏడాదికి 200 పని దినాలు గ్యారంటీగా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన పోరాటంలో అనాతవరం పరిధిలోని కార్మికులు, కర్షకులు, కౌలు రైతులు, శ్రామికులందరూ ఉదయం 10 గంటలకల్లా అమలాపురం కలెక్టరేట్ వద్దకు భారీ సంఖ్యలో తరలివచ్చి, ఈ నిరసనను విజయవంతం చేయాలని మంగాదేవి పిలుపునిచ్చారు.

# ప్రజా భావోద్వేగాలతో ఆడుకోవద్దు

## కాశి రామకృష్ణ ఘాటు వ్యాఖ్యలు

(ప్రజా సీమ)



మున్సిపాలిటీ అధికారిక అనుమతులతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమలాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో ఎంతో బాధ్యతాయుతంగా ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే కుడిపూడి చిట్టబ్బాయి శిలా విగ్రహాన్ని తొలగించాలని చూడటం పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు మరియు దుర్మార్గమైన చర్య అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైస్సార్సీపీ) జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ విగ్రహం వల్ల ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు కానీ, ప్రజలకు ఇతరత్రా ఆటంకాలు కానీ లేవని, అయినప్పటికీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు కుట్రపూరితంగా న్యాయస్థానాలను ఆశ్రయించడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేని విగ్రహాలు ఉన్నప్పటికీ, కేవలం రాజకీయలతీతంగా, కులమతాల బేధాలు లేకుండా అమలాపురంలో శాంతియుత వాతావరణాన్ని కల్పించిన ప్రజానేత చిట్టబ్బాయి గారి విగ్రహాన్నే లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమని, ప్రజాభావోద్వేగాలతో ఆడుకుంటూ ఈ విగ్రహం జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు.

ప్రజాసీమ

# తాటిపర్తిలో ఉచిత పశువైద్య శిబిరం

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ), పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, మినరల్ మిక్చర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే పేడ పరీక్షలు నిర్వహించి జలగ మందు అందజేశారు. చూలు పరీక్షలు, టీకాలు, తిరిగి పొర్లే పశువులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించారు. ఈ శిబిరాన్ని ఏఎంసీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ మనోజ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో గొల్లప్రోలు ఏడీ డాక్టర్ రవిబాబు, పశువైద్యులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల్ మిత్రలు పాల్గొన్నారు. అలాగే జనసేన నాయకులు కనకమహాలక్ష్మి, దాట్ల సూర్యనారాయణ, సామనీడి అప్పారావు, చిట్టూరి సుబ్బారావు, ఊటా నానిబాబు, పెంకే జగదీష్, వెన్నా జగదీష్, గంజి గోవిందరాజు, కేతిరెడ్డి గౌరీ నాగలక్ష్మి, రామిశెట్టి సూరిబాబు, కారపురెడ్డి వెంకటేష్, కొండపల్లి శివ, మొగిలి అప్పారావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.






# గొల్లప్రోలులో ఎయిర్‌టెల్ సెల్ టవర్‌పై ఆందోళన

**-ఈబీసీ కాలనీలో పనులు అడ్డుకున్న స్థానికులు**

**అనుమతులు, భద్రతపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్**

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు, ఈబీసీ కాలనీలో ప్రతిపాదిత ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణం వివాదానికి దారితీసింది. కాలనీలోని అంజూరి వారి షాపు భవనం పైభాగంలో సెల్ టవర్ ఏర్పాటుకు సంబంధించిన బోరు తవ్వకాల పనులు ప్రారంభించడంతో స్థానికులు అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. టవర్ ఏర్పాటు చేస్తున్నట్లు పనులు నిర్వహిస్తున్న సిబ్బంది తెలిపినప్పటికీ, సంబంధిత అనుమతి పత్రాలు చూపించకపోవడంతో కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు వల్ల చిన్నారులు, గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఆరోగ్యంపై ప్రభావం పడుతుందనే ఆందోళనను వారు వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయం తీసుకోకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా పనులు ప్రారంభించడం సరికాదని స్థానికులు పేర్కొన్నారు. మున్సిపాలిటీ, టెలికాం శాఖతో పాటు ఇతర సంబంధిత విభాగాల నుంచి అవసరమైన అనుమతులు తీసుకున్నట్లయితే వాటిని బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఆందోళన నేపథ్యంలో పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. అనుమతులు, భద్రతా ప్రమాణాలపై పూర్తి స్పష్టత వచ్చే వరకు టవర్ నిర్మాణాన్ని కొనసాగించనివ్వబోమని హెచ్చరించారు.



# యువతకు పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్

**- కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులుగా మహమ్మద్ అలీ**

**- ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఘనసన్మానం**

మదనపల్లె (ప్రజా సీమ)

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయంగా పనిచేయాలని,మైనారిటీ విభాగం బలోపేతం చేయడానికి యువకుడు, ఉత్సాహవంతలైన మహమ్మద్ అలీ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ సంతోషం హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ మదనపల్లె మండలం మైనారిటీ విభాగం అధ్యక్షులుగా మహమ్మద్ అలీ నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.గురువారం దొంతివీధి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్.రెడ్డీ సాహెబ్ ఆద్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.ఇందులో భాగంగా మహమ్మద్ అలీ దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువతకు పెద్దఎత్తున అవకాశాలు కల్పిస్తోందన్నారు.మండలమైనారిటీ విభాగం బలోపేతానికి చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేయాలని అలీకి సూచించారు.అనంతరం నూతన అధ్యక్షులు మహమ్మద్ అలీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన నియామకానికి మద్దతు ఇచ్చిన ఎస్.రెడ్డీ సాహెబ్,అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు సయ్యద్ అలీ,పిసిసి డెలిగేట్ మహమ్మద్ గౌస్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే,భావి భారత ప్రదానమంత్రి రాహుల్ గాంధీ,ఏఐసిసి మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ ఘర్హి,ఆంధ్రప్రదేశ్ మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కోసం తనవంతు కృషి చేస్తానని,ఎల్లవేళలా పార్టీ కార్యక్రమాలకు అందుబాటులో ఉంటానని మైనార్టీల అభ్యున్నతికే కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లె టౌన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు మహబూబ్ పీర్,మదనపల్లె మండల మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ అలీ,సీనియర్ నాయకురాలు మీనా కుమారి, నాగరాజు,సయ్యద్ సమీర్,తేజ,బావజాన్,దస్తగిరి,హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ హర్షం**

మదనపల్లె (ప్రజా సీమ) :

గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది.మదనపల్లె పట్టణంలోని 20 వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం గురువారం 11వ రోజుకు చేరుకుంది.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.ఈ సందర్భంగా పచ్చిపాల తులసి రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఏపీలో అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతున్నాయన్నారు.సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలుతో ప్రజల జీవితాలకు భరోసా కల్పిస్తున్నారని కొనియాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే మహమ్మద్ బాషా సమర్థవంతమైన నేతలని ప్రశంసించారు.20వ వార్డు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని,ఏవైనా ఇబ్బందులు మా దృష్టికి తీసుకొస్తే సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి సహకరిస్తున్న పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బాషా,ఆర్గనైజేషన్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్,ఆర్గనైజేషన్ సెక్రటరీ సంఘం రమేష్,ఉపాధ్యక్షుడు రెడ్డి విజయ్,జనరల్ సెక్రటరీ కార్తిక్,భూత్ ఇంచార్జ్ పవన్,బిజెపి నాయకులు సురేష్,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# తాళ్ళపాక గ్రామంలో అంగరంగ వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు







**టీటీడీ అధికారులను ప్రశంసించిన భక్తులు మరియు గ్రామస్తులు**

రాజంపేట,(ప్రజా సీమ)

ప్రతి ఏటా తాళ్ళపాక గ్రామంలో టీటీడీ ఆధ్వర్యంలో జరిగే శ్రీ చెన్నకేశవ స్వామి మరియు శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం కూడా జూలై 24 వ తేదీ నుండి ఆగస్టు 03 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. దేవుని సన్నిధిలో ఎటువంటి రాజకీయ విషయాలు తీసుకొని రాకూడదు అని మన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు చెప్పిన మాటలను కార్యరూపం దాలుస్తూ, దేవుని దగ్గర అందరూ ఒక్కటే అని తెలియచేస్తూ, ప్రతి ఒక్క నాయకునికి మరియు ప్రతి ఒక్క భక్తునికి సమ ప్రాధాన్యత ఇస్తూ ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు లేకుండా నిర్వహించిన టీటీడీ సిబ్బంది డిప్యూటీ ఈ.ఓ. ప్రశాంతి ని, సూపరిండెంట్ హనుమంతయ్య ని, ఆలయ ఇన్స్పెక్టర్ బాలాజీ ని, అర్చకులను మరియు విజిలెన్స్ సిబ్బంది ను బ్రహ్మోత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరు ప్రశంసించారు. ముఖ్యంగా పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యుత్ దీపాలంకరణ, ప్రసాదాల వితరణ మరియు వాహన సేవలు డిప్యూటీ ఈ.ఓ. ప్రశాంతి ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా జరిగిన విధానాన్ని పలువురు నేతలు అభినందించారు. కొందరు కళ్యాణం రోజు, పుష్ప యాగం రోజు కావాలని కొట్లాటలు, అలజడులు సృష్టించాలని దురుద్దేశంతో విజిలెన్స్ అధికారులతో గొడవ పడినప్పటికీ టీటీడీ అధికారులు మరియు విజిలెన్స్ అధికారులు సమన్వయంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా అడ్డు కట్టవేశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించిన టీటీడీ అధికారులను,విజిలెన్స్ సిబ్బంది ను మరియు ఆలయ అర్చకులను కూటమి నాయకులు, ప్రతి పక్ష నాయకులు, భక్తులు మరియు గ్రామస్తులు ప్రత్యేకించి అభినందించారు. మొత్తానికి తాళ్లపాక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రశాంతంగా ముగియడంలో టీటీడీ అధికారుల పాత్ర ప్రశంసనీయం అయ్యింది.

# కసాపురం ఆంజన్నను దర్శించుకొన్న సుకుమార్ బాబు

**- పుంగనూరులో పరిశ్రమల ఏర్పాటు కావాలని ప్రార్ధన**

మదనపల్లె (ప్రజా సీమ)



పుంగనూరు నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతూ త్వరలో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరనున్నట్లు విశ్రాంత డిఎస్పి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షులు సుకుమార్ బాబు తెలిపారు.ఇందులో భాగంగా గుంతకల్లులోని కసాపురం ఆంజనేయస్వామిని ఆయన దర్శించుకొని పుంగనూరు నియోజకవర్గంలో ప్రజలకు యువతకు కనీసం 5వేల నుంచి 10 వేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రార్ధించినట్లు తెలిపారు.ఇదే క్రమంలో కుప్పంలో 50 వేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో ముఖ్య మంత్రి చంద్రబాబు చొరవ చూపరన్నారు.అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గంలో సుమారు 10వేల మంది యువతకి ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని కలవనున్నానని స్పష్టం చేశారు.

# మిట్స్ వర్శిటీలో ఆకట్టుకున్న ప్రాజెక్ట్ ఎక్స్‌పో-2026 కార్యక్రమం






**- హాజరైన కెరీర్ స్కూల్,హెచ్.ఆర్ సొల్యూషన్స్ లీడ్ వెంకట సాయికుమార్**

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ప్రాజెక్ట్ ఎక్స్‌పో-2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన కెరీర్ స్కూల్ అండ్ హెచ్.ఆర్ సొల్యూషన్స్ సంస్థ హెచ్.ఆర్ లీడ్ మాస వెంకట సాయికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు విద్యార్థులను పరిశోధన,స్టార్టప్‌లు,పేటెంట్లు మరియు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన సాంకేతిక పరిష్కారాల అభివృద్ధి వైపు ప్రోత్సహిస్తాయన్నారు. విద్యాసంస్థల్లో ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందిస్తూ, విద్యార్థులను భవిష్యత్తు సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనే సమర్థ ఇంజనీర్లుగా తీర్చిదిద్దడంలో ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు ఎంతో కీలకమని అన్నారు. నేటి సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులు పుస్తక పరిజ్ఞానంతోపాటు ప్రాక్టికల్ అనుభవం చాలా ముఖ్యమన్నారు. ఈ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రెండవ,మూడవ మరియు తుది సంవత్సరం విద్యార్థులు మొత్తం 61 బృందాలుగా పాల్గొని,వివిధ అత్యాధునిక సాంకేతిక రంగాలకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు రూపొందించిన వినూత్న ఆవిష్కరణలు,సమాజంలో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను ప్రతిబింబించాయని తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థి బృందాలకు వరుసగా రూ. 2,500,రూ. 1,500 మరియు రూ. 1,000 నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్-స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ సి.చంద్రప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీదేవి,కో-ఆర్డినేటర్స్ డాక్టర్ ఆర్.సుధాకర్,డాక్టర్ జి.అరుణ్ కుమార్,డాక్టర్ డి.జె.అష్విన్ పాబి,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# సాగు,త్రాగునీటి ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలి







**- అన్నమయ్యను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలి**

**- సిపిఐ జాతీయ నాయకులు కె.నారాయణ డిమాండ్**

**- మదనపల్లెలో లాంఛనంగా ప్రారంభమైన సీపీఐ పాదయాత్ర**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశవ్యాప్తంగా ఈనెల 15వ తేదీ వరకు చేపట్టిన పాదయాత్రలో అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో గురువారం ఎన్టీఆర్ సర్కిల్ నుండి సిపిఐ జాతీయ సీనియర్ నాయకులు కే.నారాయణ ప్రారంభించారు.ఈ పాదయాత్ర ఎన్టీఆర్ సర్కిల్ నుండి బెంగళూరు బస్టాండ్ మీదుగా చిత్తూరు బస్టాండ్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా కే.నారాయణ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలైన ఉపాధి క్షల్పించకపోగా,ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు.మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ,అలాగే దళితులు, గిరిజనులపైన దాడులు చేసి వారి భూములను దౌర్జన్యంగా లాక్కుంటారని నిప్పులు చెరిగారు.దేశంలో నిరుద్యోగులకు ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న మాట మరచి ఉన్న ఉద్యోగాలు తొలగించి ఇళ్లకు పంపిస్తున్నారని విమర్శలు గుప్పించారు.ప్రశ్నించడానికి పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ మోడీకి భజన తప్పితే ప్రశ్నించడం లేదన్నారు.మదనపల్లెకు అన్నమయ్య పేరుపెట్టడం సబబు కాదని జిడ్డు కృష్ణమూర్తి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్లు పూర్తవుతున్న ఇంత వరకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో,రాష్ట్రానికి రావలసిన విభజన హామీలు తీసుకురావడంలో వైఫల్యం చెందిందన్నారు.మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం దుర్మార్గమని ప్రభుత్వమే వైద్య విద్యను అందించాలని డిమాండ్ చేశారు.అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి జిల్లాలో పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని,హంద్రీ-నీవా కాలువ పూర్తిచేసి ఈ జిల్లాలో చెరువులను నింపాలని,మదనపల్లెలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి త్రాగునీరు అందించాలని,బిటి కళాశాలను యూనివర్సిటీగా మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్,సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప,కార్యవర్గ సభ్యులు సాంబశివ,నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి,నాయ కులు రెడ్డి శేఖర్,నరేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కే.మాధవ్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయన్,డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి హరి,తిరుమల,దేవా,నరేష్ ,బాలు,భార్గవి,నవ్య,రెడ్డప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ,యువత జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

**- స్పోర్ట్స్ కోటా అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి**

**- మదనపల్లెలో ప్రారంభమైన వైసీపీ రిలే నిరాహారదీక్షలు**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

డీఎస్సీ-2025లో జరిగిన అక్రమాలు,ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా నియామకాల ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై స్వతంత్ర సంస్థ సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మదనపల్లె పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ యువజన విభాగం,విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ దీక్షలను ప్రారంభించిన మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ డీఎస్సీ-2025లో ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా ఎంపికలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.నిజమైన క్రీడాకారులకు అన్యాయం జరిగిందనే ఆరోపణలు,పారదర్శకత లేకపోవడం,యువతలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.సీనియర్ నాయకులు ఎన్.శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వతంత్ర సంస్థతో నిష్పాక్షిక విచారణ జరిపించి నిజానిజాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు .మదనపల్లె మునిసిపల్ మాజీ చైర్మన్ వి.మనుజా రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె ఇర్ఫాన్,విద్యార్థి విభాగం నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం కష్టపడి సిద్ధమైన అభ్యర్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీ మేరకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేయడంతోపాటు నియామకాల్లో




అక్రమాలకు తావులేకుండా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హేమంత్ కుమార్,ఎస్.ఈ.సి సభ్యురాలు షమీమ్ అస్లాం,వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి.పి రాఘవ రెడ్డి,విద్యార్థి విభాగం నాయకులు పవన్ రాయల్,శీలం రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ గుదిటి చరణ్,మహిళా విభాగం నాయకురాలు బీరంగి రేవతి,శారదా రెడ్డి,వినూత భాను,ధనలక్ష్మి,నాగమణి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె నాగార్జున నాయుడు, మాధవ రెడ్డి,సాంబశివారెడ్డి, బొమ్మిశెట్టి మధు,నూర్ మొహమ్మద్ ఖాన్,నాసీర్,నాసీర్ మొహమ్మద్,ప్రసాద్ బాబు,ఈశ్వర్ నాయక్,ఫిరోజ్, చెన్నకృష్ణ,శ్రీ నివాసులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయకట్టు చివరి భూములకూ సాగునీరు అందాలి





**-కాలువ అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలి**

**-జలవనరుల శాఖ అధికారులకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశం.**

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు, పిఠాపురం బ్రాంచ్ కెనాల్ పరిధిలోని ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు సమర్థవంతంగా చేరేలా కాలువ అభివృద్ధి పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం జలవనరుల శాఖ అధికారులతో కలిసి పిఠాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు కొత్త కలింగలు, బలకట్టు, నల్లకొండ, గాలికొండ ప్రాంతాల్లో కొనసాగుతున్న కాలువ అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే రాజారావు బహదూర్ చెరువు అభివృద్ధి పనులు, చెరువు మిగులు జలాల నిర్వహణ తీరును సమీక్షించారు. 12వ షూయిస్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు, వాటికి నిధుల కేటాయింపు పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, కాండ్రకోట--పిఠాపురం కాలువ అభివృద్ధి పనులను కూడా తనిఖీ చేశారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నాణ్యతను పాటిస్తూ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో గొల్లప్రోలు టౌన్ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు బస చిట్టిబాబు ము రాలశెట్టి బాబు అధికారులు జనసేన నాయకులు పాల్గొన్నారు

# గద్దర్ అణగారిన వర్గాల ఆత్మగౌరవ స్వరం

**మూడో వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన డీవీఎంసీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు**

**పీలేరు ప్రజాసీమ:**

ప్రజాకవి, ప్రజాయుద్ధ నౌక గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా గురువారం పీలేరు పట్టణంలోని భారతీయ అంబేద్కర్ సేన (భాస్) కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.భారతీయ అంబేద్కర్ సేన నియోజకవర్గ అధ్యక్షుడు యర్రబల్లి మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.ప్రజల కష్టసుఖాలను తన పాటల్లో ప్రతిబింబించి, అణగారిన వర్గాల ఆవేదనను దేశవ్యాప్తంగా వినిపించిన అరుదైన ప్రజాకవి గద్దర్ అని పాలకుంట శ్రీనివాసులు కొనియాడారు.కళను ప్రజల కోసం, సమాజ మార్పు కోసం వినియోగించిన గొప్ప సాంస్కృతిక యోధుడు ఆయన అని పేర్కొన్నారు.గద్దర్ గాత్రం కోట్లాది మంది పేదలు, దళితులు, గిరిజనులు, కార్మికులు, రైతులు, బడుగు బలహీన వర్గాలకు ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపిందని అన్నారు. అన్యాయం, వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా జీవితాంతం తన గళాన్ని వినిపించిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో గద్దర్ విశేష కృషి చేశారని, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం,



సమానత్వం, సోదరభావం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆయన జీవితాంతం శ్రమించారని పేర్కొన్నారు. సమాన హక్కులు, సమాన అవకాశాలు కలిగిన సమాజ నిర్మాణమే గద్దర్ ఆశయమని, ఆయన జీవితం త్యాగానికి, ధైర్యానికి, ప్రజాసేవకు నిదర్శనమని అన్నారు.నేటి యువత గద్దర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజల సమస్యల పరిష్కారానికి, సామాజిక న్యాయం సాధనకు, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు యర్రబల్లి మల్లికార్జున, పల్లెపోగు హరినాథ్, ముల్లంగి గురవయ్య, వై. మల్లికార్జున, హరీష్, బాబు, సద్దల రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకు రెండేళ్ల పాలన విజయాలు

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి

**సిద్ధవటం( ప్రజా సీమ)**

ఆత్మకూరు నియోజకవర్గం సంఘంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన రెండేళ్ల నమ్మకం సంక్షేమ విజయాల ప్రజా పాలన ఇంటింటికి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సంగం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి మరియు బూత్ ఇంచార్జ్, టిడిపి కార్యకర్తలతో కలిసి రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూరు అబ్జర్వర్ శనివారపు మోహన్ రెడ్డి కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆత్మకూర్ అబ్జర్వర్ శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని తెలిపారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రైతులు,మహిళలు, యువత, విద్యార్థులు,వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్య తీస్తున్నామని రహదారులు తాగునీటి సదుపాయాలు విద్యుత్ వ్యవసాయ వైద్యం విద్యారంగంలో గణనీయమైన పురోగతిని సాధించామని ఆయన ప్రజలకు తెలియజేశారు.



# 11న నిత్య పూజ స్వామి తలనీలాల వేలం పాట

**సిద్ధవటం (ప్రజా సీమ)**

కడప జిల్లా సిద్ధవటం మండలం వంతాటి పల్లి గ్రామం లంకమల అడవుల్లో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన విడి రోజులలో 01.09.2026 నుండి 31.08.2027 వరకు (కార్తీక మాసం 2026, మహా శివరాత్రి 2027,3 రోజులు మినహాయిశీచి)భక్తాదులచ్చే సమర్పించే తలనీలాలు మరియు తాత్కాలిక షాపు పెట్టుటకు 01.09.2026 నుండి 31.08.2027 వరకు వేలం పాటలు ఈ నెల 11వ తేదీ మంగళవారం ఉదయం 10:00 గంటలకు సిద్ధవటం శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి పి. సురేష్ కుమార్ రెడ్డి, చైర్మన్ జె.రాజేంద్ర ప్రసాద్, మరియు ధర్మకర్తల మండలి సభ్యులు జె.శివా రెడ్డి,పి. మల్లేశ్వరి, పి. వసంత,బి. వెంకటసుబ్బయ్య, వి. కృష్ణయ్య, ఆర్. పార్వతమ్మ, సి. వెంకటసుబ్బయ్య, కె. రాజేశ్వరి, కె. రూప, ఆర్. సుబ్రమణ్యం శర్మ ఎక్స్ అఫీషియో మెంబర్ తెలియజేశారు .ఈ వేలం పాటలో పాల్గొనిదలచినవారు తలనీలలా కు లక్ష రూపాయలు, మరియు తాత్కాలిక షాపు పెట్టుటకు కు ఇరవై ఐదు వేలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పూర్తి మొత్తం చెల్లించి అచ్చు (డిపాజిట్ తో కలిపి) రశీదు పొందాలన్నారు. మిగిలిన షరతులు వేలం పాట సమయం లో తెలియజేస్తాము అని తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇమ్రాన్ ప్రతాప్ గర్హి విశేష కృషి

**- కొనియాడిన ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్**

**- పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా జన్మదిన వేడుకలు**

**మదనపల్లె (ప్రజా సీమ)**

: ప్రముఖ ఉర్దూ కవి,రాజ్యసభ సభ్యులు మరియు కాంగ్రెస్ మైనారిటీ విభాగం జాతీయ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి పుట్టినరోజు వేడుకలు మదనపల్లె పట్టణం,దొంతివీధి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రెడ్డీ సాహెబ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్,మైనారిటీ విభాగం నాయకులు కేక్ కట్ చేసి పంచి పెట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ తనదైన శైలిలో షాయరీ (కవిత్వం) ద్వారా పార్లమెంట్లో మరియు బహిరంగ సభల్లో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కాంగ్రెస్ వాణిని గట్టిగా వినిపించే నాయకుడని కొనియాడారు.ఇమ్రాన్ ప్రతాప్ గర్హి ప్రముఖ ఉర్దూ కవి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు,ఆయన ప్రస్తుతం మహారాష్ట్ర నుండి కాంగ్రెస్ తరపున రాజ్యసభ సభ్యుడిగా,ఏఐసీసీ మైనారిటీ శాఖ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని వివరించారు.2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మొరాదాబాద్ నుండి పోటీ చేశారు.జూన్ 2021లో ఏఐసీసీ మైనారిటీ విభాగం ఛైర్మన్గా నియమితులయ్యారు.జూన్ 2022లో మహారాష్ట్ర నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారని తెలియజేశారు.రాహుల్ గాంధీని ప్రదానమంత్రి చేయాలని దృఢ సంకల్పంతో పని చేసే ఇమ్రాన్ ప్రతాప్ గర్హి మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లె టౌన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు మహబూబ్ పీర్,మదనపల్లె మండల మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ అలీ,సీనియర్ నాయకురాలు మీనా కుమారి,నాగరాజు,సయ్యద్ సమీర్,తేజ,బావాజాన్,దస్తగిరి,హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# విద్యారంగంలో వెంకటరెడ్డి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం





**- డైరెక్టర్,అధ్యాపకులు,విద్యార్థులు ప్రశంసలు**

**- కళాశాల ప్రాంగణంలో అట్టహాసంగా (ఈవీఆర్) జన్మదిన వేడుకలు**

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటరెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,ఛైర్మన్ ఇ.వెంకటరెడ్డి (ఈవీఆర్) జన్మదిన వేడుకలను గురువారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ హేమంత్ ఆధ్వర్యంలో అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు కలిసి కేక్ కట్ చేసి ఈవీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డైరెక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఈవీఆర్ విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా కళాశాలను ముందుకు నడిపిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు నిరంతరం కృషిచేస్తున్నారన్నారు.విద్యా ప్రమాణాల పెంపుతోపాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ,విలువలు పెంపొందించడంలో ఆయన పాత్ర ఆదర్శనీయమని కొనియాడారు.1996లో శ్రీ వెంకటరెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల స్థాపించగా ఆయన సారథ్యంలో విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు జాతీయస్థాయిలో ఇంజనీర్లు,డాక్టర్లు,సీఏలు తిరుపతి దారిని గుర్తు చేశారు.అనంతరం విద్యార్థులు అధ్యాపకులు మాట్లాడుతూ,విద్యార్థుల విజయాల కోసం ఈవీఆర్ ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,ఆధునిక బోధనా విధానాలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.కళాశాల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.విద్యార్థులు కూడా ఈవీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు విద్యాసేవలు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికలల్లో విజయ ఢంకా మోగిద్దా

**- కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా దిశానిర్దేశం**

**- హాజరైన జనసేన నాయకులు రాందాస్ చౌదరి**

మదనపల్లె (ప్రజా సీమ):

పట్టణంలోని 6వ వార్డు పరిధిలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత మాజీ కౌన్సిలర్ రాటకొండ పద్మావతమ్మ,రాటకొండ సురేంద్రబాబుల అధ్యక్షతన గురువారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు.ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో పెద్దఎత్తున 6,7,8 వార్డులకు చెందిన కార్యకర్తలు తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జనసేన నాయకులు రాందాస్ చౌదరి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీలు సంయుక్తంగా ఘన విజయం సాధించి కూటమి పార్టీలు విజయ ఢంకా మోగించాలని కోరారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ప్రజాపాలన వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలోప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతూ సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు.తాగునీటి సమస్య పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన పెద్దఎత్తున బోర్లు డ్రిల్లింగ్ చేయడం జరుగుతుందని,రోడ్లు అభివృద్ధి చేసి ప్రజల కష్టాలను తీరుస్తామని హామీ ఇచ్చారు.రానున్న మున్సిపల్ స్థానిక సంస్థ ఎన్నికలలో నూరు శాతం విజయాలు సాధించి కూటమి పార్టీల విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ బాబులకు బహుమతిగా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ,బాలు స్వామి,నవీన్ చౌదరి,విజయమ్మ,ఎంసిటివి రవికాంత్,రెడ్డప్ప నాయుడు కాలనీ కార్యదర్శి వాసుదేవ నాయుడు,శ్రీరామ సహదేవ నాయుడు,ఆర్ఎస్ షంషీర్,క్లస్టర్ ఇంచార్జ్ రాజకుమార్,భారతి నాయుడు,జయరాం యాదవ్,మాజీ కౌన్సిలర్ బాబ్జి,జాన్ బాబు,చంద్రకళ,ఫిర్ దోస్,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ చిన్ని,శ్రీరామ వినోద్,పూల మురళి,దాదు తదితరులు పాల్గొన్నారు.





# డీఎస్సీని అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు:

**ఎస్వీఎస్ఎన్ వర్మ ధ్వజం**

**వైసీపీ కోర్టుల్లో వేసిన దొంగ సంతకాల పిటిషన్లపై విచారణజరపాలి**

**ఉద్యోగాల భర్తీని ఓర్వలేకే బురదజల్లే రాజకీయాలు**

**లోకేష్ సవాల్‌ను స్వీకరించి బహిరంగ చర్చకు రావాలి**

పిఠాపురం (ప్రజా సీమ )

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డీఎస్సీ నియామక ప్రక్రియను అడ్డుకునేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేస్తూ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఆయన పిఠాపురంలో మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తుంటే ఓర్వలేక వైసీపీ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.కోర్టుల చుట్టూ తిరుగుతున్న వైసీపీ:ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం 16 వేల డీఎస్సీ పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసిందని వర్మ గుర్తుచేశారు. ఐదేళ్ల జగన్ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్నారని మండిపడ్డారు. ఇప్పుడు వేలాది మంది యువతకు ఉద్యోగాలు లభిస్తున్న తరుణంలో, వాటిని అడ్డుకునేందుకు కోర్టులను ఆశ్రయించడం దురదృష్టకరమన్నారు. డీఎస్సీ నియామకాలను నిలిపివేయాలని వైసీపీ ఏకంగా 335 పిటిషన్లు, స్పోర్ట్స్ కోటాకు సంబంధించి మరో 66 పిటిషన్లు దాఖలు చేసిందని, వాటిలో దొంగ సంతకాలు ఉన్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను వర్మ పూర్తిగా ఖండించారు. ప్రస్తుతం అభ్యర్థులు సమర్పించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లు అన్నీ గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జారీ అయ్యాయని స్పష్టం చేశారు. ఆ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై కూడా పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని కోరారు. డీఎస్సీ అభ్యర్థుల వివరాలు, సర్టిఫికెట్లు అన్నీ ఆన్‌లైన్‌లో పారదర్శకంగా ఉంచామని, అక్రమాలు జరిగినట్లు భావిస్తే ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించే ధైర్యం వైసీపీకి ఉందా? అని ప్రశ్నించారు





# డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ నిరసన దీక్ష

**డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి: కొరముట్ల శ్రీనివాసులు.**

రైల్వే కోడూరు (ప్రజాసీమ):

ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ, ఆ అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని రైల్వే కోడూరు పట్టణంలోని టోల్‌గేట్ వద్ద గాంధీ విగ్రహం సమీపంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్షకు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, పేదలు, రైతులు, రోజువారీ కూలీలు తమ పిల్లలను అధిక వడ్డీలకు అప్పులు చేసి చదివిస్తుంటే, కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణలో చేసిన అక్రమాలతో వారి ఆశలు, కలలను ఛిన్నాభిన్నం చేసిందని విమర్శించారు.డీఎస్సీ నిర్వహణలో జరిగిన అక్రమాలు, మెరిట్ విద్యార్థులకు జరిగిన అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టామని తెలిపారు. ఉపాధ్యాయులు, వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, శాస్త్రవేత్తలు, చార్టర్డ్ అకౌంటెంట్లుగా ఎదగాలని తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, అలాంటి విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడిందని ఆరోపించారు.ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాలు, మార్కుల విడుదలలో పారదర్శకత పాటించలేదని, అర్హత ఉన్న విద్యార్థులను పక్కనపెట్టి అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని విమర్శించారు. జీవో రాకముందే స్పోర్ట్స్ కోటా పేరిట సంస్థలు ఏర్పాటు చేసి నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపించారు



# పిఠాపురం నియోజకవర్గ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు గొల్లప్రోలు రైతుల విన్నపం

**శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల భవనం.. -ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్న సిబ్బంది**





-కాకినాడ జిల్లా(ప్రజా సీమ )(ప్రజా సీమ )

గొల్లప్రోలు పశువైద్యశాల భవనం తీవ్ర శిథిలావస్థకు చేరుకుంది. ఏ క్షణంలో ఏ ముప్పు ముంచుకొస్తుందో తెలియని ప్రమాదకర స్థితిలో ఉండడంతో స్థానిక రైతులు, పశుపోషకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి, ఇక్కడ నూతన భవనాన్ని నిర్మించాలని మండల ప్రజలు, రైతులు బలంగా కోరుకుంటున్నారు.

**భయం గుప్పిట్లో సిబ్బంది, రైతులు**

ప్రస్తుత భవనం పూర్తిగా శిథిలమై, పైకప్పు పెచ్చులు ఊడిపడుతోంది. ఇటువంటి ప్రమాదకర భవనంలోనే పశువైద్య సిబ్బంది తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని విధులు నిర్వహించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవన పరిస్థితి ఇంత దయనీయంగా ఉన్నా, సంబంధిత శాఖా అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గొల్లప్రోలు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది రైతులు తమ పశువులకు చికిత్స చేయించడానికి ఈ ఆసుపత్రికి వస్తుంటారు. అయితే, కనీస సౌకర్యాలు లేకపోవడం, భవనం కూలిపోయేలా ఉండడంతో పశువులకు సకాలంలో వైద్యం అందించడం అటు సిబ్బందికి, ఇటు రైతులకు పెద్ద సవాలుగా మారింది. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పాడి పరిశ్రమను ప్రోత్సహించాల్సిన అధికారులు, పశువుల ఆరోగ్య సంరక్షణను గాలికొదిలేశారని పశుపోషకులు ప్రజలు రైతు లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**యుద్ధప్రాతిపదికన నూతన భవనం నిర్మించాలి**


ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం,

ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన ఈ శిథిల భవనాన్ని పూర్తిగా తొలగించి, ఆధునిక వసతులతో కూడిన నూతన పశువైద్యశాల భవనాన్ని యుద్ధప్రాతిపదికన నిర్మించాలని మండల రైతులు, ప్రజలు పాలకులను కోరుతున్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఈ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సిపిఐ అగ్రనేత నారాయణను కలిసిన సింగం రామకృష్ణా రెడ్డి

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలో గురువారం ప్రారంభమైన సిపిఐ పాదయాత్ర ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ జాతీయ నేత కె.నారాయణ హాజరయ్యారు.ఈ నేపథ్యంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సింగం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సిపిఐ నారాయణ ఎంతో సమర్థవంతమైన నేత అని,కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన తప్పుపట్టారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోడీ భజన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు.కేంద్ర,రాష్ట్ర విధానాలపై జరిగే పోరాటలలో కాంగ్రెస్ పార్టీతో కలిసి నడుస్తామని,ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారన్నారు.ఆయన సలహాలు తనకు రాజకీయంగా ఎంతో దోహదపడతాయని తెలిపారు.అనంతరం సీపీఐ ర్యాలీకి సింగం రామకృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు.



# కాంగ్రెస్ మైనార్టీ విభాగం బలోపేతానికి ఇమ్రాన్ ప్రతాప్ గర్హి ప్రత్యేక కృషి

## - కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా ప్రశంసలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె పట్టణం స్థానిక అగర్త వీధి నందు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం నేషనల్ చైర్మన్,రాజ్యసభ ఎంపీ మరియు ప్రముఖ ఉర్దూ కవి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వ హించారు.ఏఐసీసీ మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులతో కలసి కేక్ కట్ చేసి పరస్పరం పంచుకుని ఇమ్రాన్ ప్రతాప్‌గర్హికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా డాక్టర్ ఎస్.కే బాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మైనార్టీలకు మరింత చేరువ చేయడంలో,అలాగే జాతీయ స్థాయిలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టడంలో ఏఐసీసీ మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి సేవలు ఎంతో అమూల్యమైనవని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం,నూతన జవసత్వాలు నింపడానికి ఆయన చేస్తున్న కృషి కార్యకర్తలకు,పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఆయన కవిత్వం,రాజకీయ,సామాజిక అంశాలపై గళం విప్పే తీరును కొనియాడారు.ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించి నిండునూరేళ్లు మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణా రెడ్డి,పీలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సమీరుద్దీన్,మైనార్టీ సెల్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ హిదయతుల్లా హుస్సేని,తంబళ్లపల్లె కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారా పారేసి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు రవి,అక్బర్ బాషా,షేక్ షమీం,అజ్మత్,మహబూబ్ బాషాలు పాల్గొన్నారు.



# నవకంద్రాడలో ఈగల్ పల్లెబాట - మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

**పిఠాపురం (ప్రజా సీమ )**

మండలం నవకంద్రాడ గ్రామంలో గురువారం నిర్వహించిన “ఈగల్ పల్లెబాట” కార్యక్రమంలో భాగంగా( విబిజి–రామ్ –జీ ) ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఈగల్ సిబ్బంది గంజాయి, మత్తు పదార్థాలు మరియు ఇతర మాదకద్రవ్యాల వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజంపై ఏర్పడే తీవ్ర ప్రభావాలను వివరించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం అప్రమత్తంగా ఉండి సరైన మార్గదర్శనం చేయాలని సూచించారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధి హామీ కార్మికులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఈగల్ సిబ్బంది సూర్య చక్ర, షరీఫ్, అలాగే ఏపీఓ నాయుడు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి వైసిపి నేత మల్లికార్జున రెడ్డి బాసట


## - వైద్య అవసరాల నిమిత్తం ఆర్థిక సాయం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

తంబళ్లపల్లి మండలం,గోపిదిన్నెలో ఓ ఇంట్లో బుధవారం రాత్రి రిఫ్రిజిరేటర్ ఒక్కసారిగా పేలిన ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.అర్ధరాత్రి సమయంలో ఫ్రిడ్జ్ నుండి గ్యాస్ లీక్ అయిన వాసన వస్తుందని డోర్ తెరవడంతో ఒక్కసారిగా రిఫ్రిజిరేటర్ పేలింది.ఈ ప్రమాదంలో ప్రకాశ్,పవిత్ర అనే ఇద్దరికీ తీవ్ర గాయాలుమరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి.పరిస్థితిని గమనించిన స్థానికులు,గాయపడ్డ వారిని హుటాహుటిన తంబళ్ళపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా,తీవ్రంగా గాయపడ్డ వారిని మెరుగైన చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ యువనేత,మల్లి కన్స్ట్రక్షన్స్ అధినేత మల్లికార్జున రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం అందించారు.ఈ ఘటన జరగడం దురదృష్టకరమని,బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.ప్రజా నాయకుడు ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకు పునరంకితమవుతామని వెల్లడించారు.



# పలువురికి నివాళులర్పించిన రామిరెడ్డి ద్వజారెడ్డి





**రైల్వే కోడూరు (ప్రజాసీమ):**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి పలువురికి ఘనంగా నివాళులర్పించారు.చిట్వేల్ మండలం నాగిరిపాడు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఎంవీ నర్సారెడ్డి మాతృమూర్తి పెద్దకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని ఉంగరాలనగర్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందా బాల పెద్దకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నందా బాల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివసాయి, సర్పంచులు దార్ల చంద్రశేఖర్, హరికృష్ణ, ఆర్వీ రమణ, గోపి, చెంగల్ రెడ్డి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఎంపీటీసీలు నూక మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్, మాజీ సర్పంచ్ బై శంకర్ రెడ్డి, మణి, షఫీ, కంభం శ్రీనివాసులు రెడ్డి, బై రెడ్డి అనిల్, వాసు రెడ్డి, శివ రెడ్డి, శివాజీతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


# అధికారం కోల్పోయి అసహనంలో వైసీపీ

## మీడియా ముసుగులో వైసీపీ మూకలు దాడులు హేయమైన చర్య

## టిడిపి యువ నాయకులు రాజుకుంట నరసింహ

**చిట్వేలి(ప్రజా సీమ)**

తిరుపతి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జేబీ శ్రీనివాస్ ఇంటిపై వైసీపీ నాయకులు చేసిన దాడిని టిడిపి యువ నాయకులు రాజుగుంట నరసింహ తీవ్రంగా ఖండించారు.గురువారం ఉదయం మీడియా ముసుగులో కొందరు గంజాయి మత్తులో జేబి ఇంటిపైకి వచ్చి దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో గంజాయి, రౌడీయిజం వంటి ఘటనలను జరగకుండా కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.జేబీ శ్రీనివాస్ ని ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించినప్పటి నుంచి వైసీపీ నాయకులు ఓటమి భయంతో కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం పై అపకీర్తి తీసుకురావడమే లక్ష్యంగా ఇలాంటి ఘటనలను వైసిపినాయకులు సృష్టిస్తున్నారని విమర్శించారు.బాధితుల ఇంటిపై దాడి జరిగినప్పటికీ, జేబీ శ్రీనివాస్ అనుచరులే దాడి చేశారంటూ కొన్ని బులుగు మీడియా లలో ,సాక్షి మీడియా, యూట్యూబ్ ఛానెళ్లు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. వాస్తవాలను తెలుసుకొని నిర్ధారించుకొని వార్తలు ప్రసారం చేయాలని మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.మీడియా ముసుగులో వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించాలని అధికారులను కోరారు.



# డి.ఎస్సీ అక్రమాలపై నిష్పక్షపాత విచారణ జరగాలి.. మాజీ ఎమ్మెల్యే పొన్నాడ

## విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి..

**(ప్రజా సీమ)**

ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొని దీక్షలను ప్రారంభించారు.డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డీఎస్సీ అక్రమాలపై నిరసనగా ఐ. పోలవరం మండల యువజన విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతి రాజు అధ్యక్షతన ఐ. పోలవరం గ్రామంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడం తీవ్ర ఆందోళనకలిగిస్తోందన్నారుసంవత్సరాల తరబడి కష్టపడి చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను చదివిస్తుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి ఆశలుఆవిరవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మెరిట్ జాబితా, మార్కులు, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల ముందుంచి పారదర్శకతను నిరూపించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిజాయితీగా పరీక్ష రాసిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందనే అనుమానాలను వెంటనే నివృత్తి చేయాలని అన్నారు.విద్యా వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన,వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిధులు అందక వేలాది మంది విద్యార్థులు చదువును కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తికాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ప్రతిభకు బదులుగా రాజకీయ అనుకూలతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల యువతలో తీవ్ర నిరాశ నెలకొందని విమర్శించారు.యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రభుత్వ విధానాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ సందర్భంగా పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పితాని బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగ యువత అంతా ఏకమై ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసే వరకు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని అన్నారు.యువత, విద్యార్థుల హక్కుల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ పోరాటం ఒక్కరోజుతో ముగిసేది కాదని, డీఎస్సీ అక్రమాలపై నిష్పక్షపాత విచారణ జరిగి బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని పార్టీ నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు,ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు కమిటీ మెంబర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ఆహార పథకాల అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోం

## -రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ లక్ష్మీరెడ్డి

**(ప్రజా సీమ)**

ఆహార భద్రతా పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ లక్ష్మీరెడ్డి హెచ్చరించారు.గురువారం విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం, విశాఖ నగర పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, ఫెయిర్ ప్రైస్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.భీమునిపట్నం లక్ష్మీరెడ్డి, విద్యార్థులకు వడ్డించిన భోజనాన్ని రుచి చూశారు. ఆహార చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు.జాతీయ ఆహార భద్రతా చట్టం--2013 నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రతి లబ్ధిదారునికి నాణ్యమైన ఆహారం, నిత్యావసర సరుకులు సకాలంలో అందేలా సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ఆహార భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ విషయంలో రాజీపడేది లేదని లక్ష్మీరెడ్డి స్పష్టం చేశారు.



ప్రజాసేవ

### చకచకా రాకా మూవీ షూటింగ్

# మెటర్నిటీ బ్రేక్‌లో


## దీపికా పడుకొణె



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎలాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పడుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సిని మాలో దీపికా పడుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది.భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# తండ్రి నాగబాబుతో వరుణ్ తేజ్ బరి

## కూతురు నీహారికి నిర్మాతగా యదువంశీ మూవీ







మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ముందు చిత్రబృందం జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తుండగా, తాజాగా ఓ ఇంటర్వ్యూలో వరుణ్ తేజ్ తన తదుపరి సినిమా గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. తొలిసారిగా తన తండ్రి నాగబాబుతో కలిసి ఒకే సినిమాలో నటించబోతున్నట్లు ప్రకటించారు. నాగబాబు నటుడిగా చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, సాయిధరమ్ తేజ్ సహా మెగా కుటుంబానికి చెందిన పలువురు హీరోలతో కలిసి నటించారు. అయితే ఆశ్చర్యకరంగా తన కుమారుడు వరుణ్ తేజ్‌తో మాత్రం ఇప్పటివరకు పూర్తి స్థాయి సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకోలేదు. గతంలో 'హ్యాండ్స్ అప్' సినిమాలో వరుణ్ తేజ్ చిన్ననాటి పాత్రలో కనిపించినప్పటికీ, తండ్రీకొడుకుల మధ్య ఒక్క కాంబినేషన్ సీన్ కూడా లేదు.ఇప్పుడు ఆ లోటును 'బరి' సినిమా భర్తీ చేయనుంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్, నాగబాబు కలిసి నటించడమే కాకుండా, ఇద్దరి మధ్య కీలకమైన కాంబినేషన్ సీన్లు కూడా ఉంటాయని వరుణ్ వెల్లడించారు. తండ్రితో కలిసి నటించడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభూతిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇక 'బరి' చిత్రాన్ని నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యదు వంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల కాలికి గాయం కారణంగా విశ్రాంతి తీసుకున్న వరుణ్ తేజ్, పూర్తిగా కోలుకున్న తర్వాత 'బరి' షూటింగ్ ప్రారంభం కానుందని తెలిపారు. తొలిసారి రియల్ లైఫ్ తండ్రీకొడుకులు వెండితెరపై కలిసి కనిపించనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. 'కొరియన్ కనకరాజు' తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌లో 'బరి' మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఆవారపన్‌కు సీక్వెల్ రెడీ




2007లో విడుదలైన క్లాసిక్ యాక్షన్ డ్రామా 'ఆవారపన్'. ఇమ్రాన్ హష్మీ, దిశాపటానీ నటించిన ఈ సినిమాకు 19 ఏళ్ల తర్వాత సీక్వెల్ తెరకెక్కింది. ఆగస్టు 14న ఈ 'ఆవారపన్ – 2' థియేటర్‌లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. శివమ్ పండిట్ పాత్రలో ఇమ్రాన్ తిరిగి వస్తున్నాడంటూ వీడియోను పంచుకుంది. నితిన్ కక్కర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది.






# నవంబర్ 6న రామాయణ విడుదల

### అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.




# కింగ్ జాకీ క్వీన్..మూవీపై ఆసక్తికర అంశం

## అనుష్క కోసం 12 ఏళ్ల క్రితం రాసిన కథగా ప్రచారం



ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు. దీంతో సినిమా నిలిచిపోయినా, దర్శకుడు మాత్రం కథను వదిలిపెట్టకుండా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ మరింత బలోపేతం చేశారని తెలిపారు. మొదట అనుష్క కోసం రాసిన పాత్ర, కాలక్రమేణా మార్పులు చెంది ఇప్పుడు నటి యుక్తి తరేజా పోషిస్తున్న పాత్రగా రూపుదిద్దుకుందని సమాచారం. దీంతో ఎన్నో ఏళ్లుగా దర్శకుడు మనసులో ఉన్న కథ చివరకు 'కింగ్ జాకీ క్వీన్' రూపంలో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాతో మరో ఆసక్తికర అంశం కూడా ఉంది. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సోదరుడు శశి ఓదెల ఈ చిత్రంతో హీరోగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. తొలి చిత్రంతోనే పీరియాడిక్ క్రైమ్ డ్రామా వంటి విభిన్న కథను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది.ఇక హీరో దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తుండగా, యుక్తి తరేజా కథానాయికగా కనిపించనున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు పూర్ణచంద్ర తేజస్వి సంగీతాన్ని అందించారు.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma